శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

మెట్ట ప్రాంత అభివృద్ధికి పరిశ్రమల ఏర్పాటుకు కృషి

- కలెక్టర్ హిమాన్స్ శుక్ల

వింజమూరు, జనవరి 27, ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఒక ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్తుందని వెనుకబడిన ప్రాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో నిరుద్యోగతను తగ్గించి ఆర్థిక పరి పుష్టిని సాధించడమే లక్ష్యంగా ప్రణాళికను రూపొం దిస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల తెలిపారు. మంగళవారం నియోజకవర్గంలోని దుత్తలూరులో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని ముగిం చుకుని వింజమూరుకు వస్తూ మార్గమధ్యంలో నందిగుంట గ్రామంలో గోకుల షెడ్లను పరిశీలించారు. తరువాత వింజమూరులోని చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్ర నిర్వహణ పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సంపద కేంద్రంలో తయారు చేస్తున్న వర్మీ కంపోస్టు ఎరువును ఇతర ప్రాంతాలకు కూడా పంపడం పట్ల కార్యదర్శి రామారావును, ఎంపీడీవో కే.శ్రీనివాస్‌రెడ్డిని అభినందించారు. అనంతరం పంచాయతీ పరిధిలోఇన బొమ్మరాజు చెరువు ప్రాంతంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతు సాగు చేస్తున్న నిమ్మ తోటను పరిశీలించారు. రైతును పలు విషయాలను అడిగి ప్రభుత్వ పథకాలను గురించి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో వనరుల ఉత్పాదకశక్తి ఎక్కువగా ఉందని, దానిని సద్వినియోగపరుచుకునే విధంగా రైతులకు బిందు సేద్యం పరికరాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. దీని వలన ఉద్యాన పంటల సాగు పెరిగే అవకాశం ఉందన్నారు. నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించే విధంగా కృషి చేస్తామన్నారు. అంతే కాకుండా గొర్రెలు, మేకలు యూనిట్లను అందజేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రోత్సాహాన్ని అందిస్తామన్నారు. ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమలు ప్రోత్సాహానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేసే విధంగా ప్రయత్నిస్తామన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ అవకాశాలు స్థానికులకు అధికంగా లభించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎన్.సుజనా రాయుడు, మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుర జాల గోపి, సొసైటీ డైరక్టర్ కోడూరు నాగిరెడ్డి, పాములపాటి మాల్యాద్రి, దుద్దిగుంట శ్రీనివాసులురెడ్డిలు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. కావలి ఆర్డీవో సన్నీ వంశీకృష్ణ, డీపీఓ వసు మతి, సీఈఓ శ్రీధర్‌రెడ్డి, ఏపీడీ మృదుల, ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో కే.రామారావు, నాయకులు కాటం రమణారెడ్డి, ఎనపల్లి పెంచలరావు, పల్లా మధు, ఎన్.రాయుడు ఉన్నారు.

స్మార్ట్ మీటర్లపై అపోహలు తొలగించాలి

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : స్మార్ట్ మీటర్లపై ప్రజల్లో ఉన్న అపోహలను పూర్తిస్థాయిలో తొలగించాల్సిన బాధ్యత విద్యుత్ ఉద్యోగులపై ఉందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టంచేశారు.నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని వీపీఆర్ నివాసంలో మంగళవారం ఆయన జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో కలిసి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో అత్యున్నత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పనులను మరింత వేగవంతం చేసి మార్చి నాటికి అన్ని పనులను నూరుశాతం పూర్తిచేసేలా విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీఎం సూర్యఘర్‌పై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా పీఎం సూర్యఘర్ వలన కలిగే ప్రయోజనాలను వివరించి సౌరవిద్యుత్‌పై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. స్మార్ట్ మీటర్లపై ప్రజలకు సరైన సమాచారం అందించి వారిలో నమ్మకం పెంచాల న్నారు. ముఖ్యంగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాలు అరికట్టేందుకు పోలీస్‌శాఖతో సమన్వయం చేసుకుని పనిచేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర పారిశ్రామిక రంగానికి విద్యుత్ కొరత లేకుండా ఇప్పటి నుంచే పూర్తిస్థాయిలో ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ వినియోగదారులకు నూరుశాతం సంతృప్తి కలిగించేలా విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఈ సమీక్షలో పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి, చెముకుల కృష్ణచైతన్య, బెజవాడ వంశీకృష్ణారెడ్డిలతో పాటు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులు ఉన్నారు.

హార్టీ కల్చర్ పంటలవైపు రైతులు మొగ్గు చూపాలి

కలిగిరి, జనవరి27, ప్రభాతవార్త; వివిధరకాల పంటలు పండించే రైతు సోదరులు హార్టీ కల్చర్ వైపుకూడా మొగ్గు చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లపేర్కొన్నారు. కలిగిరి మండలం నాగసముద్రం పంచాయితీలోని నాగిరెడ్డిపాళెం రైతులు సాగు చేస్తున్న కాకర, దొండ,బొప్పాయి పంటలను కలెక్టర్ మంగళవారం స్వయంగా అధికారు లతో కలసి పరిశీలించారు.ఈసందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ కాకరతోటలు ,దొండతోటలు , బొప్పాయి తోటలూ ఎలాసాగు చేస్తారు, ఎకరాకు పెట్టుబడులు ఎంతౌ తాయి. కర్చులు పోను ఆదాయం ఎంత వస్తుంది.అంటూ రైతులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి తెలుసుకున్నారు.అంతేగాక పండిన పంటను ఎక్కడ అమ్ముకుంటారు, అందుబాటులో మార్కెట్ సౌర్యం ఉందా అని ప్రశ్నించారు. అదేవిధంగా రైతులు వాడే తైవాన్ స్పేయర్‌ని కలెక్టర్ స్వయంగా పరిసీలించి స్పేర్ పనిచేసే విదానాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం రైతులు మాట్లాడుతూ ఇందులో గతంలో వరి పంట వేసే వారమని వరిపై పెద్దగా ఆదాయాలు రాలేదన్నారు. దీనితో ఇప్పుడు ఉద్యాన పంటలు అదికారుల సలహాలూ, సూచనల మేరకు అంతర్ పంటలను సాగు చేస్తూ కర్చులుపోను కొంత ఆదాయం గడిస్తున్నామని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.నాగిరెడ్డి పాళెం సెంటరులోనే పండిన కూరగాయలను అమ్ముకుంటామన్నారు. దళారులు రేటు పెట్టి ఇక్కడే కొనుగోలు చేస్తారన్నారు.ఇక్కడ పండిన వంగ, టమోటా, మిర్చి,కాకర, దొండతదితర కూరగాయలు హైదరాబాద్, విజయవాడ, నెల్లూరు, చెన్నై తదితర ప్రాంతాలకు తీసుకెళ్తారన్నారు.ఇక బొప్పాయి పంట క్రాపు రావడం కొంత ఆలస్యమైందని, పంట సీజన్లో ధరను బట్టి ఆదాయాలు ఉంటాయని తెలిపారు. అనంతరం కలెక్టర్‌ను 'ప్రభాతవార్త' పలకరించగా ఇక్కడి రైతులు వేసే అంతర్గత పంటలు ఆశాజనికంగానూ ఇతర రైతులకు ప్రోత్సాహంగానూ ఉన్నాయన్నారు. మిగిలిన రైతులుకూడా వీరిలాగానేపండ్లు,కూరగాయల తోటలు,చిరుదాన్యాలపంటలు సాగుచేసి ఆదాయాలు పొందాలన్నారు.ఇక నిమ్మ రైతులు ధరల విషయంలో ఇబ్బందులు ఉన్నాయని డిశెంబర్, జనవరి,పిబ్రవరి మాసంలో ఇలాగే రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తమదృష్టిలో ఉందన్నారు. పిఓ శ్రీదర్ రెడ్డి,డిపిఓ వసుమతి,ఆర్‌డిఓ వంశీక్రిష్ణ,యన్నాజియన్ డివిజనల్ అధికారి మృదులు,యంపిడిఓ ప్రత్యూష, మండల తాసిల్దారు(ఇన్చార్జీ)మొలతాటి గిరీష్ మండల సర్వేయర్, ఉద్యాన వన అధికారులు పాల్గొన్నారు.

కోటలో ట్రాఫిక్‌పై చర్యలు తీసుకొంటాం: ఎస్పీ

కోట, జనవరి 27 ప్రభాతవార్త కోట మండలం,కోట విద్యానగర్‌ల్లో ట్రాఫిక్ పై చర్యలు తీసుకొంటామని జిల్లా ఎస్పీ అజత వేజండ్ల అన్నారు.మంగళవారం రాత్రి ఆమె కోట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడారు. ప్రధానంగా కోట, విద్యానగర్‌ల్లో నిత్యం ట్రాఫిక్ సమస్య వల్ల ప్రజల ఇబ్బందులు పడుతున్నారని విలేకర్ల ఆమె దృష్టికి తీసుకళ్లారు. దీంతో ఎస్పీ మాట్లాడుతూ ఇతర స్టేషన్లు సిబ్బందిని చూసి ఇక్కడ నియమిస్తాని ఆధిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చి భాదితులతో ఫ్రెండీ పోలీస్ విధానంను అలవర్చుకొవాలన్నారు. రోడ్డు పై వెళ్లి దిచక్రవాహన ధారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలను నడపలాన్నారు. జిల్లాలో ఎక్కడగా ప్రాణాలు గాలిలో కాలిసిపోవడానికి ప్రధాన కారణం హెల్మెట్ లేకపోవడమేనన్నారు. మహిళల భద్రత విషయంలో చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలల్లో కూడా చైతన్యం రావాల్సిన అవసరం ఉందన్నారు. ఘర్షణలకు పాల్పబడిన అల్లరిలు చేసిన రౌడీ షిట్లు ఒపన్ చేస్తామన్నారు.జిలాలో శాతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల అదపులో ఉంచేందుకు అన్ని చర్యలు తీసుకొవడం జరుగుతుందన్నారు.ఎస్పీ వెంట డిఎస్‌పి గీతాకు మారి, సిఐ కిషోర్‌బాబు,ఎస్ఐ.పవన్‌కుమార్‌లు ఉన్నారు.

ఉత్తమ అవార్డు పొందిన ఎంపవో కు అభినందనలు

విడవలూరు,జనవరి 27 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా నెల్లూరు పోలీస్ పెరేడ్ ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదుగా ఉత్తమ సేవలందించినందుకు విడవ లూరు మండలవ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి ప్రశంసా పత్రము అందుకున్నారు. ఎంఏఓకు ఈ అవార్డు రావ డంతో మండల వ్యవసాయ సిబ్బంది,స్థానిక ప్రజాప్రతి నిధులు, రైతులు అభినందించారు.

చిల్లకూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

చిల్లకూరు, జనవరి 27, ప్రభాతవార్త జాతీయ రహదారి పక్కనే ఏర్పాటై ఉన్న పోలీస్ స్టేషన్‌ని జిల్లా ఎస్పీ ఆజిత వేజెండ్ల మంగళవారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ లాఅండ్ ఆర్డర్‌విషయంలో ఎక్కడ కూడా రాజీ పడకుండా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రజలతో మమేకంగా ఉంటూ శాంతి భద్రత విషయంలో ఎవరికి భయపడకుండా మీ విధులు నిర్వహించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించడం వాళ్ళ విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి గీతా కుమారి, సిఐలు కిషోర్ బాబు, శేఖర్ బాబు, శ్రీనివాసులు, ఎస్ఐ సురేష్ బాబు, సిబ్బంది ఉన్నారు.

విద్యుత్ చార్జిలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్

బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త గత ప్రభుత్వం 9 సార్లు విద్యుత్ చార్జిలు పెంచితే , కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జిలు తగ్గించిందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. బుచ్చి రెడ్డిపాళెం మండలంలోని పంచేడు లో 3.37 కోట్ల వ్యయంతో నిర్మించిన 33/11 కెవి సబ్‌స్టేషన్‌ను ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డితో కలిసి ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు కోవూరు నియోజకవర్గంలో మరో సబ్‌స్టేషన్ మూడు కోట్ల రూపాయాలపై చిలుకు వ్యయంతో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అలాగే 4 కోట్ల రూపాయాల వ్యవయంతో డి ఇ కార్యాలయం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఆర్‌డిఎస్ఎస్ ద్వారా అనేక పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం నిర్వాహం వల్ల విద్యుత్ శాఖలో 30 వేల కోట్ల రూపాయాలు నష్టం వాటిల్లిందని దానిని దశల వారీగా రూపు మాపేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో 1.19 పైసలు యూనిట్ కాస్టును తగ్గించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. రైతులకు ,ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు.

రాష్ట్రంలో మూడు డిస్కంలు పనిచేస్తున్నాయని ఒకటి తిరుపతి, రెండువది విజయవాడ,మూడవది విశాఖపట్టణంలో అయితే విశాఖలో డిస్కెమ్‌మీద అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. అదివాస్తవ విరుద్ధమని ఖండించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నుండి 5 వందల నుండి 6 వందల కోట్ల రూపాయాల మేర విద్యుత్ బకాయిలు ఉన్నాయని అన్నారు. త్వరలో విద్యుత్ శాఖలో సిబ్బంది కొరత తీరుస్తామని తెలిపారు. ఏఇల కొరతచాలా ఉందని అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ద్యేయంగా ప్రభుత్వం పని చే స్తుందని తెలిపారు. రానున్న రోజులలో నెల్లూరు జిల్లాలో లో మరో 10 నుండి 12 విద్యుత్ సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసి నిరంతరం నాణ్య మైన విద్యుత్తును అందచేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతు కోవూరునియోజకవర్గంలో 33 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ చేతులమీదుగా ప్రారం భించుకోవడం శుభపరిణామమని అన్నారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కుటుంబం కన్నా మొదటి ప్రాధాన్యత నియోజకవర్గానికే ఇస్తుందని ఎంపి ఆసక్తి కరంగా మాట్లాడి సభను రక్తికట్టించారు. ప్రశాంతిరెడ్డి కోవూ రు నియెజకర్గం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ఐదు సార్లు శాసనసభ్యులుగా ఎన్నిక కాబడిన రవికుమార్ ప్రతిష్టాత్మకమైన విద్యుత్ శాఖను మరింత సమర్ధవంతగా నిర్వహించేందుకు ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేటాయించారని అన్నారు. విద్యుత్ శాఖకు సరైన వ్యక్తిని కేటాయించారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రత్యేకంగా దన్యవాదాలు తెలిపారు. అనం తరం కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతు పది కోట్ల రూపాయాల వ్యయంతో రెండు విద్యుత్ సబ్‌స్టేషన్లకు ప్రా రంభోత్సవాలు,డిఇ కార్యాలయానికి శంకుస్థాపన చేసుకోవడం సం తోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అక్వా రైతుల సమస్య లను గుర్తించి విద్యుత్ చార్జిలను ఒకటిన్నర రూపాయి తగ్గించడం ఆ నందంగా ఉందని అన్నారు. నియోజకవర్గంలో 5 మండలాల రైతు లకు ఉపయోగపడే విధంగా కల్లాలు ఏర్పాటు చేయన్నామని చెప్పారు. కిసాన్ సెజ్ వద్ద 132 కెవి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని ఆమె విద్యుత్ శాఖ మంత్రిని కోరారు. యువగళం కేవలం ఒక వ్యక్తి చేసిన అడుగు కాదని అది ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తుకోసం లక్షలాది మంది గుండెల్లో రగిలిన ఆశల విప్లవమని అబివర్ణించారు. మంత్రి నారా లోకేష్ సేవలను ఆమె కొనియాడారు. అభివృద్ధే లక్ష్యంగా సాగిన 3132 కిలోమీటర్లు యువగళం పాదయాత్ర ఏపి రాజకీయ చరిత్రలో ఎప్పటికి చెరగని ఒక సువర్ణ అధ్యాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో భాగం మంత్రికి,ఎంపికి,ఎమ్మెల్యేలను గజమాలలతో క్రేన్‌తో స్వాగతించారు. ఈకార్యక్రమంలో నెల్లూరు మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇఇ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి ,ఎపి ట్రాన్స్‌కో డిఇ రమేష్ చౌదరి, బుచ్చి రూరల్ బ్యాంకు చైర్మన్ ఏటూరు శివరామకృష్ణారెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ,హాస్పటల్ డైరక్టర్ దొడ్ల కోదండరామిరెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి ,జొన్నవాడ దేవస్థానం చైర్మన్ అశోక్‌రెడ్డి,జొన్నవాడ దేవస్థానం మాజీ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, రైతు విభాగం జిల్లా అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,

ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, బుచ్చి మున్సిపల్ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, బుచ్చి టౌన్ అద్యక్షులు గుత్తాశ్రీనివాసులు, కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, వింజం రామానాయుడు , టంగుటూరు మల్లికార్జునరెడ్డి,కౌన్సిలర్ బెళ్ళం మల్లారెడ్డి, మినగల్లు సర్పంచ్ బొర్రు పూజిత, బొర్రు రాము,సురేష్‌రెడ్డి, రూరల్ అద్యక్షులు జగదీష్, పంచేడు నాయకులు పెనాక అమర్‌నాద్‌రెడ్డి, పి. చంద్రమౌళి, ట్రాన్స్‌కో ఏడి సతీష్, బుచ్చి రూరల్ ఏఇ ఎం. శ్రీకాంత్‌కుమార్, టౌన్ అద్యక్షులు మనోహార్, ఎపిఎస్‌పిడిసిఎల్ వింగ్ నెల్లూరు కె.పరంధామయ్య,తిరుపతి కార్పోరేట్ ఆఫీసర్ బి.జగదీష్‌రెడ్డి, కనస్ట్రక్షన్ వింగ్ నెల్లూరు కె.కృష్ణారెడ్డి, బిజెపి మండల అద్యక్షులు మనోహార్‌రెడ్డి, టిడిపి,బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజాసేవలో వెనకడుగు వేయను

యువగళం స్ఫూర్తి యాత్ర చేపట్టిన కావలి ఎమ్మెల్యే

కావలి, జనవరి 27 ప్రభాతవార్త : ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రజాసేవలో వెనకడుగు వేయనని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. మంత్రి నారా లోకేష్ ప్రారంభించిన యువగళం కార్యక్రమం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకొన్న సందర్భంగా, కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం యువగళం స్ఫూర్తి యాత్రను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుండి కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలో లోకేష్ ప్రతిష్టించిన 2000కిలోమీటర్ల మైలురాయి వరకు ఈ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్రకు ముందు తెలుగుదేశం పార్టీ వ్యవస్తాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యాత్ర ప్రారంభమైంది. మరోసారి పాదయాత్ర నారా లోకేష్ పాదయాత్ర చేపట్టేనట్లే వాతావరణం నెలకొనగా, భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎమ్మెల్యే వెంట అడుగులు వేశారు. కావలి నుంచి కొత్తపల్లి వరకు రహదారులు జనసంద్రంతో నిండిపోయాయి. దారిపొడవునా మహిళలు హరతులతో స్వాగతం పలకగా, గజమాలలతో సత్కరించారు. ప్రజలు జనసీరా జనాలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొని యాత్రకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి డబ్బుల కోసం రాలేదని, డబ్బులు వదులుకొని ప్రజాసేవకోసం రాజకీయాల్లోకి వచ్చానన్నారు. సిఎం చంద్రబాబునాయుడుతో ప్రత్యేక అనుబంధం ఉందని, రాష్ట్ర అభివృద్ధి ఆయన ధ్యేయమనితెలిపారు. తనజీవితం ఎప్పుడూ ఒంటరిదేనని శత్రువులను కూడా ఇబ్బంది పెట్టే మనస్తత్వం తనది కాదన్నారు. కావలి అభివృద్ధే ప్రధాన లక్ష్యమని, స్వశక్తితో ఎదిగి ఈర్ష్యాద్వేషాలకు దూరంగా ఉంటూ ముందుకు సాగుతున్నానని తెలిపారు. ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించారంటే తనపై నమ్మకం ఉంచినట్లేలనని ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం తన ధ్యేయమని అన్నారు. తన వ్యాపార సామ్రాజ్యాన్ని పక్కన పెట్టి కావలినే తన కుటుంబంగా భావిస్తున్నానని స్పష్టం చేశారు. అలుపెరుగని యోధుడిలా పోరాడే స్ఫూర్తి చంద్రబాబునాయుడు నుంచే వచ్చిందని తండ్రి బాటలోనే తనయుడు నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సరైన ప్రణాళికతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చని తాను నిరూపించానన్నారు. ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నా అందరినీ కలుపుకుంటూ ముందుకు సాగుతున్నానని, దీనికి కారణం పార్టీ జెండాపై ఉన్న అంచచలమైన నమ్మకమని తెలిపారు. లోకేస్‌స్ఫూర్తితోనే ఈ యాత్ర చేపట్టామని, ఇదేళ్ళ విధ్వంస పాలన నుంచి ప్రజలకు విముక్తి కల్పించేందుకు యువగళం పాదయాత్ర జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తు చరిత్ర పుస్తకాలలో జనవరి 27 ప్రత్యేకంగా లిఖించబడుతుందని వ్యాఖ్యానించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధిపై కీలక హామీలు ప్రకటిస్తూ, సొంత నిదులు వెచ్చించి అయినా సిరిపురం, చలంచర్ల, కొత్తపల్లి, రాజువారి చింతలపాలెం అనే నాలుగు పంచాయితీలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. లో ఓల్టేజి సమస్యకు శాశ్వత పరిష్కారంగా సబ్‌స్టేషన్ నిర్మాణం చేపడుతామని, ఆర్డీఎస్ స్కీమ్ ద్వారా విద్యుత్ లైన్లు మార్పు జరుగుతుందన్నారు. అతి త్వరలో పెద్దపనిని రోడ్డు రైల్వేట్రాక్ వద్ద అండర్‌పాస్ నిర్మిస్తామని ప్రకటించారు. తాను హామీలు పూర్తి చేసిన తరువాతే ఓటు అడగడానికి వస్తానని, ప్రజలు అండగా ఉన్నంత వరకు సేవ చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చరు. ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సింహపురి గర్జన:మంత్రి నారాయణ పిలుపుతో

నెల్లూరులో యువగళం జన ప్రభంజనం
మంత్రి నారాయణ టెలి కాన్ఫరెన్స్.. నెల్లూరులో ర్యాలీకి రికార్డు స్థాయి జనసందోహం
నారా లోకేష్ అడుగుజాడల్లో.. యువగళానికి నీరాజనం పట్టిన నెల్లూరు నగరం.
ఒక్క కాల్‌తో కదిలిన వేలాది మంది కార్యకర్తలు
నారాయణ నాయకత్వానికి నిదర్శనం
వి ఆర్ సి నుండి గాంధీ బొమ్మ వరకు
ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ

నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త -వైద్యం రాజకీయాల్లో వ్యూహకర్తగా, అభివృద్ధిలో అపర భగీరథుడిగా పేరుగాంచిన మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సత్తా ఏంటో నెల్లూరు నగరం మరోసారి కళ్లారాచూసింది. యువనేత నారా లోకేష్ చారిత్రాత్మక యువగళం పాదయాత్ర నేటికి మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నెల్లూరు సిటీలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీ ఒక మహా ప్రవాహంలా సాగింది.మంత్రి నారాయణకి ప్రజల్లో ఉన్న క్రేజ్, కార్యకర్తల్లో ఉన్న పట్టుకు ఈ ర్యాలీ ఒక సజీవసాక్ష్యం. ఎటువంటి భారీ హంగులు లేకుండా, కేవలం మంత్రి చేసిన ఒక్క టెలి కాన్ఫరెన్స్ పిలుపుతో నెల్లూరు వీధులన్నీ పసుపుమయమయ్యాయి. వేలాది మంది ప్రజలు, యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి వి ఆర్ సి. సెంటర్ నుండి గాంధీ బొమ్మ వరకు బారులు తీరారు. ఇది కేవలం విజయోత్సవ ర్యాలీ మాత్రమే కాదు.. మంత్రి నారాయణ నాయకత్వం పట్ల నెల్లూరు ప్రజలకున్న అచంచలమైన నమ్మకం. మంత్రి ఆదేశాల మేరకు ఇంచార్జ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ అట్టహాసంగా సాగింది.

యువగళం 3 ఏళ్లు: ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం లోకేష్ ప్రస్థానంసరిగ్గా మూడేళ్ల క్రితం కుప్పం గడపై ప్రారంభమైన యువగళం పాదయాత్ర, నేడు రాష్ట్ర భవిష్యత్తును మార్చే దిక్సూచిగా మారింది .226రోజుల పాటు, 11 ఉమ్మడి జి

విద్యార్థులకు విందు బోజనం

కలువాయి జనవరి 27 ప్రభాతవార్త : మండలంలోని పెన్న బద్వేలు జడ్పిహైస్కూల్ నందు కలువాయికి చెందిన కొలపర్తి కళ్యాణ్ హర్షిత దంపతులుకుటుంబసభ్యుల ఆధ్వర్యంలో 2 వందల మంది విద్యార్థులకు విందు బోజనం ఏర్పాటు చేశారు.కళ్యాణ్ కుమారుడుశ్రీకేతన్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు శుబ్ర్దిన విందు బోజన కార్యక్రమంలో భాగంగా ఈకార్యక్రమాన్ని విద్యార్థుల మద్య నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, నిర్వాహకులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు వల్లూరు కృష్ణారెడ్డి,నాగిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంగం జడ్పిహైస్కూల్ ప్లస్‌లో ఘనంగా పిఎం శ్రీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

సంగం జనవరి 27 ప్రభాతవార్త : సంగం జడ్పిహైస్కూల్ ప్లస్‌లో ఘనంగా పిఎం శ్రీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ్ ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి బాలాజిరావు,డిప్యూటి డిఈఒ జానకిరామ్, ఎంఈ మల్లయ్య టిడిపి మండలాధ్యక్షుల బాణా శ్రీనివాసులురెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, మార్కుల ఆధారంగా బహుమతులు అందజేశారు. విద్యార్థులు డిఇఒ చేతులు మీదుగా అవార్డులు అందుకున్నారు. జిల్లాలో పదో వ తరగతి విద్యార్థులకు నిర్వహించే 100 రోజుల కార్యక్రమం పగడ్బందిగా జరుగుతుందని డిఇఒ బాలాజిరావు తెలిపారు. రాష్ట్ర స్థాయి నుండి అధికారులు ప్రతి నిత్యం పదో తరగతి విద్యార్థుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో ఎక్కడ సబ్జెక్టు టీచర్స్ కొరత లేకుండా చర్యలు తీసుకున్నాట్లు తెలిపారు. రాబోయే పదో తరగతి పరీక్షల్లో జిల్లాలో 95 శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపా ధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజన బాలికపై అత్యాచారయత్నం

కోట, జనవరి 27 ప్రభాతవార్త : అభం శుభం తెలియని ఓ మైనార్ గిరిజన బాలికపై ఓ కామాందుడు అత్యాచారయత్నంకు పాల్పబడిన సంఘటన కోట మండలం.చిల్లకూరు మండలల్లో సరిహద్దులో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆబాలిక తన తల్లి అలిగి ఊరు వేళ్లిండుగా నాయుడు పేట మండలం అత్తిమిట్టకు వేళ్లి వస్తూ ఉండగా చిట్టమూరు మండలంలో నార్తు ఒత్తూరు వద్ద బసు కొరకు వేచి ఉండగా ఈ లోపాల ఓ పాల ఆటో ను ఆబాలిక ఎక్కింది. ఆటో డ్రైవర్ తను మీ ఊరికి తీసుకేళ్తాతని చెప్పి ఆటోను కోట,చిల్లకూరు.మండలాల్లో .సరిహద్దు అడదలిలోకి తీసేకేళ్లే అత్యాచారయత్నం చేయబోగ ఆపాప కేకలు వేస్తు తప్పించుకొని రోడ్డుపైకి రాగ కొందుగుంట గ్రామస్దులు ఆటోడ్రైవర్‌కు దేహశుద్ధి చేశారు.ఆమేరకు కోట పోలీసులను ఆశ్రయించారు.ఈ మేరకు ఆసంఘటన చిల్లకూరు మండలంలో జరిగిందని పోలీసులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ఆశాకిరణం మంత్రి యువనేత లోకేష్

నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త –వైద్యం : యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేసిన యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన యువగళం.. ప్రజా గళం ర్యాలీకి వేదికగా ప్రజలు తరలివచ్చారు. స్థానిక సర్వోదయ కళాశాల దగ్గర నుంచి మద్రాసు బస్టాండ్ కూరగాయాల మార్కెట్ వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు నాడు చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో జనవరి 27వ తేదీ ఒక అద్భుతమైన రోజుగా అభివర్ణించారు. యువ నాయకులు, రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర భవిష్యత్తును తిరగరాసేలా యువగళం పాదయాత్ర చేశారని కొనియాడారు. గత ప్రభుత్వం పెట్టిన అవాంతరాలకు ఎదురొడ్డి 3 వేల 132 కిలోమీటర్ల యువగళం పాదయాత్ర చేసి మంత్రి లోకేష్ చరిత్ర సృష్టించారన్నారు. 11 ఉమ్మడి జిల్లాలు, 97 నియోజకవర్గాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు పాదయాత్ర ఫలితమే 2024 ఎన్నికల్లో టీడీపీ 164 సీట్లలో విజయకేతనం ఎగురవేసేందుకు దోహదపడిందన్నారు. ఓ వైపు విద్యాశాఖ మంత్రిగా ప్రభుత్వ విద్యా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు మరో వైపు ఐటీ మంత్రిగా రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఇన్ఫోసిస్ వంటి ఐటీ కంపెనీలు తెస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని యువనేత లోకేష్ అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడారు. సీఎం చంద్రబాబుని మించిన నాయకుడిగా నారా లోకేష్ ఎదుగుతారని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి హోదాలో ఒకే రోజు 27 కోట్లతో 240 పనులకు శంకుస్థాపనలు చేసి అన్నను మించిన తమ్ముడు అనిపించుకున్నారని కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని ప్రశంసించారు. అనంతరం నెల్లూరు ఇన్‌చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నలెఱ్ఱూరు ప్రక్షాళనకు మంత్రి నారాయణ మాస్టర్ ప్లాన్ ఊపొందించారని ప్రజలు సహకరించాలని కోరారు. నెల్లూరు అభివృద్ధిని అడ్డుకుంటే చరిత్ర క్షమించదని ప్రతిపక్ష పార్టీ డ్రామాలు మాని వాస్తవాలు తెలుసుకోవాలని హితవు పలికారు. మీ కాలేజీల ముందు బంకులు పెడితే ఊరుకుంటారా అంటూ వైసీపీ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని మేయర్ రూప్ కుమార్ యాదవ్ సూటి ప్రశ్నించారు. బంకుల యజమానులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తారా అంటూ ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు. నెల్లూరు నగరాన్ని ఒక మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా మంత్రి పొంగూరు నారాయణ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను మేయర్ రూప్ కుమార్ యాదవ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, జిల్లా తెలుగుదేశం నాయకులు బీదా రవిచంద్ర, ఉపరితల జలరవాణా కార్పొరేషన్ చైర్మన్ జెడ్ శివప్రసాద్, మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ, కేతంరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : వ్యవసాయం సాగు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారిణి టి. రజని తెలిపారు. కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం, కోవూరు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ-పంట నమోదు చేసుకోకపోతే తమ పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మలేరన్నారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల దృష్ట్యా ఏమైనా నష్టం సంబవిస్తే ఈ పంట నమోదు చేసుకోని కారణంగా వారికి నష్టపరిహారం రాదన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతు వారి వారి పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాల్లో ఫార్మా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు నారాయణ, రామలక్ష్మి, రైతులు ఉన్నారు.

నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్, రవాణా శాఖ నెల్లూరు సంయుక్త ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన

నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త – వైద్యం జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా, నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యలో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కాలేజీ హాస్పిటల్ డీన్ డాక్టర్ పి.శ్రీనివాసలరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు సేఫ్టీ నిబంధనలు పాటించాలని, వేగం కన్నా ప్రాణం చాలా విలువైందని అన్నారు.ప్రమాదంలో ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబంతో పాటు సమాజానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని, ముఖ్యంగా యువత దీని గురించి అవగాహన కలిగి ఉండాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం బాలమురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మోటారు వెహికల్స్ మాట్లాడుతూ జనవరి 16వ తేదీ నుండి ఫిబ్రవరి 15వ తేదీ వరకు భత్రా మాసోత్సవాలను జరుపుకుంటున్నామని, ఇందులో భాగంగా గుడ్ సమరిటన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమ సమాచారం తెలియజేసేందుకు కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. అనంతరం పూర్ణ చంద్రరావు, సీనియర్ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూహెల్మెట్ ధరించకపోవడం, సీటు బెల్టు పెట్టుకోకపోవడం , డ్రైవింగ్ లైసెన్సు లేకపోవడం, మైనర్స్‌కి వెహికల్ ఇవ్వడం తాగి డ్రైవింగ్ చేయడం విధిస్తున్న జరిమానాల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా నారాయణ మెడికల్ కాలేజీ ఎన్ఎస్ఎస్ ఫోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ డిఎం కార్తీక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎం.స్వప్నిల్ రెడ్డి, అసిస్టెంట్ మోటార్ ఇన్‌స్పెక్టర్ నారాయణ మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ విశ్వకుమార్, ఏజీఎం ఏసీ శేఖర్‌రెడ్డి, ఏవో సందేష్, డైరక్టర్ సుమారు500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ గ్రావెల్ తరలింపు

దగదర్తి, జనవరి 27, ప్రభాతవార్త : గతంలో పలుమార్లు అక్రమ గ్రావెల్ తరలింపు పై మైనింగ్, రెవెన్యూ అధికారులు హెచ్చరించి కేసులు నమోదు చేసిన గ్రావెల్ దోపిడి ఆగడం లేదు. మండలంలోని తిరువీధిపాడు గ్రామ రెవెన్యూలో మోపూరు భక్తవత్సలరెడ్డి కి సర్వే నెంబరు 118లో సుమారు 105 ఎకరాల పట్టా భూమి ఉంది. గత రెండు రోజులుగా తన సొంత భూమిలో కొందరు వ్యక్తులు రాత్రులు, పగలు బరితెగించి అక్రమంగా వాహనాలతో గ్రావెల్ తరలిస్తున్నారని రైతు భక్తవత్సలరెడ్డి మంగళవారం రెవెన్యూ, మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మైనింగ్ ఏడీ వాణిశ్రీ, మండల ఆర్ఐ ప్రియాంక, వీఆర్వో నరేష్‌లతో కలిసి మైనింగ్ ప్రదేశానికి వెళ్లి గ్రావెల్ అక్రమ తరలింపును అడ్డుకున్నారు. సంఘటన స్థలంలో ఉన్న మూడు టిప్పర్లను సీజ్ చేసి స్థానిక పోలీసు స్టేషన్లో అప్పగిస్తున్నట్లు మైనింగ్ ఏడీ తెలిపారు. అధికార పార్టీ నాయకుల అండతోనే తమ భూమిలో గ్రావెల్ అక్రమంగా తరలిస్తున్నారని రైతు భక్తవత్సలరెడ్డి చెబుతున్నారు. అధికారులు తగిన విచారణ జరిపి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రైతు కోరుతున్నారు.

పలకరింతకే పరిమితమైన వైద్యశాల

ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త : మండల పరిధిలోని గండిపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల సిబ్బంది పలకరింతకే పరిమితమైందనే ఆరోపణలు వస్తున్నాయి. సిబ్బందికానీ వైద్యులు కానీ ఉదయం పూట వెళ్లి అక్కడ కనిపించి తిరిగి దగ్గరికి చేరుకుని ఇక్కడ సేవలు అందిస్తూ ఉండడంతో స్థానికంగా వచ్చే రోగులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. గండిపాలెంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయగిరి మండలంతో పాటు వరికుంటపాడు ప్రకాశం జిల్లా పామూరు గ్రామాల ప్రజలకు కూడా సేవలు అందించాల్సిన పరిస్థితి ఉంది. కానీ సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు తీవ్ర ఇబ్బంది జరుగుతున్నాయని స్థానికులు అంటున్నారు. ప్రభుత్వ నియమనిబంధనల ప్రకారం ఉద్యోగం చేసే చోటనే నివాసం ఉండాలి అన్న నిబంధన ఉంది. కానీ ఆ నిబంధన పక్కన పెట్టి మండలకేంద్రానికి పరిమితమవుతున్నారు. కేవలం సంతకం పెట్టేందుకు మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వెంటనే తిరిగి ఉదయగిరికి చేరుకుని ఇక్కడ సేవలు అందించడం విశేషంగా మారిందని రోగులు వాపోతున్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి విచారణ చేపట్టాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రజలు కోరుతున్నారు.

వ్యక్తి అనుమానస్పద మృతి

వింజమూరు, జనవరి 27, ప్రభాతవార్త : వింజమూరు పంచాయతీ పరిధిలోని శ్రీరాఘవేంద్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. స్థానికులు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని బుక్కాపురం గ్రామానికి చెందిన బద్వేల్ హైమావతి భర్త శ్రీనివాసులురెడ్డి(44) సోమవారం ఆ గ్రామ నివాసి అయిన కర్ణ ప్రసాద్‌తో వింజమూరుకు ద్విచక్ర వాహనంపై వచ్చారు. వింజమూరులో వారి పనులు ముగించుకుని ప్రసాద్‌ను నీవు ఇక్కడే ఉండు నాకు కొంచెం వేరే పని ఉందని ప్రసాద్ బైక్ తీసుకుని మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో బంగ్లా సెంటర్ వైపుకు వచ్చాడని దాంతో ప్రసాద్ శ్రీనివాసులు కోసం వింజమూరులోనే సాయంత్రం వరకు వేచి ఉండి తిరిగి బుక్కాపురానికి వెళ్లాడని తెలిపారు. మంగళవారం ఉదయం శ్రీ రాఘవేంద్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో జీవాల కాపర్లు మోటారు బైక్ పడి ఉండడానికి గమనించి దగ్గరకెళ్లి చూడగా బైక్ కింద వ్యక్తి ఉన్నట్లు గుర్తించారు. దాంతో సమాచారం కలిగిరి సీఐ వెంకట్ నారాయణకు అందించారు. ఆయన ఆదేశాల మేరకు స్థానిక పోలీసు స్టేషన్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మృతికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. సీఐ వెంకటనారాయణ సంఘటన స్థలానికి విచ్చేసి మృతదేహాన్ని గుంటలో నుండి పైకి లేపి మోటారు బైక్‌ను పక్కనపెట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూరు తరలించారు. మృతికి కారణాలు తెలియాల్సి ఉంది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రాష్ట్ర, దేశ రాజకీయాల్లో పెను సంచలనం యువగళం పాదయాత్ర

నారా లోకేష్ సత్తా, సంకల్పం ప్రపంచానికి పరిచయం చేసిన పాదయాత్ర యువగళం

నెల్లూరు జనవరి 27, ప్రభాతవార్త : రాష్ట్ర నలుదిశలా 226 రోజులు, 3132 కి.మీ.ల మేర సాగిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజాగళంగా మారి ప్రభంజనం సృష్టించింది. అంబేద్కర్ రాజ్యాంగంను చేతబట్టి, హక్కుల్ని గుర్తు చేస్తూ, అరాచక ప్రభుత్వాన్ని అడుగడుగునా ప్రశ్నిస్తూ, అడ్డంకులు ఎదుర్కొంటూ, అవమానాలను భరిస్తూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు నేటితో 3ఏళ్లు పూర్తి అయ్యాయి.విద్యారంగ అభివృద్ధి కోసం నారా లోకేష్ చేస్తున్న కృషికి సంఘీభావంగా, నారా లోకేష్ యువగళం పాదయాత్ర స్మృతులను మననం చేసుకుంటూ, ఉమ్మడి నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ 11 నియోజకవర్గాల్లో కార్యక్రమాలకు శ్రీకారం.226 రోజులు, 3132 కి.మీ.ల యువగళం పాదయాత్రను స్ఫూర్తిగా జిల్లాలో 226 విద్యాసంస్థలను అభివృధి చేయాలని జిల్లా పార్టీ నిర్ణయం. ప్రభుత్వ పాఠశాల విద్యార్థి నీ ,విద్యార్థులకు 31320 సైకిళ్ల పంపిణీ కి శ్రీకారం.ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం 26 స్కిల్ ట్రైనింగ్ ఏర్పాటు కు సంకల్పం.బీద రవిచంద్ర లీలిది, టీడీపీ అధ్యక్షులు, నెల్లూరు పార్లమెంట్.రాష్ట్ర, దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన నారా లోకేష్ యువగళం పాదయాత్ర స్మృతులను మననం చేసుకుంటూ, నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా వ్యాప్తంగా భారీ సేవా, అభివృద్ధి కార్యక్రమాలకు నేడు శ్రీకారం చుట్టింది.“యువగళం పాదయాత్ర” గుర్తుకు తెచ్చేలా.... పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో, ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా 11 నియోజకవర్గాల్లో 26 స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ల ఏర్పాటుకు సన్నాహాలు సిద్ధం అవుతున్నాయియువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే లక్ష్యంగా, పెట్టుబడులు, పరిశ్రమలను తెచ్చేందుకు నారా లోకేష్ శ్రమిస్తున్నారు. ప్రధాని మోదీ ఆశీస్సులు, ముఖ్యమంత్రి చంద్రబాబు తోడ్పాటు, పవన్ కళ్యాణ్ సహకారంతో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెడుతున్న వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ నారా లోకేష్ ప్రారంభించిన యువగళం ప్రజాగళంగా, నవగళంగా మారి దేశ రాజకీయాలను, నేతల దృష్టిని ఆకర్షించింది వ్యయ,ప్రయాసలకోర్చి చదువుకున్న బిడ్డలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నిరాశ నిస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న దీనపరిస్థితుల్లో వారి భవిష్యత్తుకు భరోసా ఇస్తూ నాడు సాగిపోయింది యువగళం పాదయాత్రత్రాగునీరు, సాగునీరు దొరకక రాయలసీమ రైతాంగం తల్లడిల్లుతున్న సమయంలో.. తాను రాయలసీమ ముద్దుబిడ్డనని చెప్పుకునే జగన్ తన హయాంలో ఒక్క ప్రాజెక్టు రాక, ఒక్క టీఎంసీ నీరు తేలేక చతికిలపడిన సమయంలో ధైర్యం నింపింది నారా లోకేష్ యువగళం పాదయాత్ర.యువగళం పాదయాత్రలో అన్నగా, తమ్ముడుగా, కొడుకుగా, మనవడిగా కుటుంబ సభ్యుడిగా మారి కష్టమంటూ మొరపెట్టిన ప్రతి ఒక్కరి బాధ నారా లోకేష్ విన్నాడు, అండగా ఉన్నానని హామీ ఇచ్చాడు. పాదయాత్ర సాగిన ఆయా ప్రాంతాల, వర్గాల సమస్యలపై అధికారంలోకి వచ్చాక దృష్టి సారించారు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీలు, చేసిన వాగ్దానాలకు కూటమి ప్రభుత్వం సాయంతో పరిష్కారం చూపుతున్నారు నారా లోకేష్. భావి తరాల భవిష్యత్తు లక్ష్యంగా నవ్యాంధ్రప్రదేశ్ దిశగా లోకేష్ సాగిపోతున్నారు.

దొరశ్రీకి జ్యూరీ అవార్డు

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : కోవూరుకు చెందిన సీనియర్ కార్టూనిస్ట్ దొరశ్రీ.. గుళ్లపల్లి అరుణకుమారి స్మారకార్థం నిర్వహించిన కార్టూన్ పోటీల్లో జ్యూరీ అవార్డు కైవసం చేసుకున్నారు. విజయవాడ లోని బాలోత్సవ్ భవన్‌లో గుళ్లపల్లి అరుణకుమారి స్మారకార్థం వారి భర్త పద్మాదాస్ హాస్యానందం సంయుక్తంగా కార్టూన్ పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో దొరశ్రీ వేసిన కార్టూన్ న్యాయ నిర్ణేతలను ప్రత్యేకంగా ఆకట్టుకుని ఆయనకు జ్యూరీ అవార్డును ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమి చైర్మన్ డాక్టర్ గుమ్మడి గోపాలకృష్ణ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆకాశం అధ్యక్షులు బాచీ, హాస్యానందం ఎడిటర్ రాము, సీనియర్ కార్టూనిస్ట్ ఏవీఎంతో పాటు ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా కె. మల్లికార్జున్ వ్యవహరించారు. ఈ సందర్భంగా దొరశ్రీని ప్రత్యేకంగా అభినందించారు.

రైలు కింద పడి గుర్తు తెలియన వ్యక్తి మృతి

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : కోవూరు మండలం పడుగుపాడు రైల్వే స్టేషన్ సమీపంలో మంగళవారం ఓ గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మరణించారు. కావలి రైల్వే పోలీసుల సమాచారం మేరకు పడుగుపాడు స్టేషన్ వద్ద ఎగువ రైల్వే లైన్ 178/17-15ఏ స్తంభాల మధ్య 30 నుంచి 35 సంవత్సరాలు వయస్సు కలిగిన ఓ వ్యక్తి రైలు కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. నలుపు రంగు ఫుల్ షర్టు, మెరూన్ కలర్ షార్ట్ మృతుడు ధరించి ఉన్నాడు. ఈ ఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి సంబంధించిన ఆనవాళ్లు తెలిసిన వారు కావలి రైల్వే ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు 9848343638 అనే నెంబర్‌కు తెలియజేయాలన్నారు.

మంత్రి లోకేష్ ను కలిసిన బెజవాడ మల్లేశ్వరి

విడవలూరు, జనవరి 27 ప్రభాతవార్త: మంగళగిరిలో జరుగుతున్న పార్లమెంట్ కమిటీ శిక్షణ తరగతులో పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను విడవలూరు మండల కేంద్రానికి చెందిన నెల్లూరు పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రెటరీ బెజవాడ మల్లేశ్వరి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి కొద్దిసేపు పల అంశాలను తెలియపరిచి తెలుసు కున్నారు. మల్లేశ్వరి మాట్లాడుతూ తమకు అప్పగి ంచిన బాధ్యతల పట్ల ప్రజలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని ఆమె అన్నారు.

వైభవంగా పల్లకి సేవ

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాఘ మాస మంగళవారం పర్వదినం సందర్భంగా స్వామి వారికి ప్రాత:కాలమునే ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా రుత్వికులు పి. సుబ్బయ్య స్వామి, కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, తదితరులు ఉన్నారు.

మెట్ట ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి

దుత్తలూరు,జనవరి 27, ప్రభాతవార్త:రామాయపట్నం పోర్టు సమీపంలో ఉన్నందున భవిష్యత్తులో మెట్ట ప్రాంతంలో పరిశ్రమలు ఇక్కడికి వచ్చేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దుత్తలూరు, వింజమూరు, కలిగిరి మండలాలకు సంబంధించి పలు శాఖల అధికారులతో నాలుగు గంటల పాటు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, యానిమల్ హస్బెండరీ, రెవెన్యూ శాఖ తదితర వాటిపై సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. రెవిన్యూ లో 22బ్ , మ్యూటేషన్లకు సంబంధించి సమీక్ష నిర్వహించారు. అనంతరం రాచవారిపల్లి సమీపంలో భూములను పరిశీలించారు. దుత్తలూరు బీసీ కాలనీలో ఇటీవల కొత్తగా నిర్మించిన సిమెంటు రోడ్డు నాణ్యతను సాంకేతిక సిబ్బంది ద్వారా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత బాగుందన్నారు. ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గాలలో హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీకి ఇతర శాఖల సమన్వయంతో భవిష్యత్తులో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. అలాగే మెట్ట ప్రాంత రైతులకు ఉపయోగపడే స్ప్రింక్లింగ్, మైక్రో ఇరిగేషన్ వంటివి ఎక్కువగా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రామాయపట్నం దగ్గరగా ఉంది కాబట్టి అక్కడికి వచ్చే కంపెనీలను ఇక్కడికి వచ్చేందుకు ఒప్పించి తీసుకొస్తామన్నారు. అలాగే అధికారులు ప్రభు

యూరియాకోసం రైతుల ఆందోళన

సీతారామపురం జనవరి 27 ప్రభాతవార్త : సొసైటీ ద్వారా రైతులకు సబ్సిడీలో మంగళవారం యూరియా పంపిణీ జరిగింది. సొసైటీ కార్యాలయం వద్ద ఉదయం నుండే రైతులు బారులు తీరి పడిగాపులు కాసినా పూర్తిస్థాయిలో రైతులకు యూరియా అందని పరిస్థితి ఏర్పడింది. మండలం అంతటా రైతులు పొలాలు దున్ని యూరియా చల్లే సమయం కావడంతో యూరియా కోసం రైతులు క్యూ కట్టారు. ప్రవేటు షాపులలో సైతం యూరియాఅందకపోవడం ఒక్కసారిగా మండలంలోని రైతులందరు సొసైటీ కార్యాలయం వద్దకు చేరుకోవడంతో సొసైటీ కార్యాలయం రైతులతో కిటకిటలాడింది. సొసైటీ కార్యాలయానికి4 వందల బస్తాల యూరియా మాత్రమే రావడం సుమారుగా రైతులు 5 వందల మంది కంటే అదిక మొత్తంలో యూరియా కోసం ఎగబడడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు అక్కడకు చేరుకొని రైతులను క్యూ లైన్లలలో నిలబెట్టి యూరియా పంపిణీ చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అయినప్పటికి పూర్తి స్థాయిలో రైతులకు యూరియా అందకపోవడంతో తీవ్ర నిరసాకు గురైరు. సీతారామపురం మండలంలోని రైతులకాకుండా పక్క మండలాలరైతులు యూరియా కోసం వచ్చారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగా యూరియాను రైతు సేవా కేంద్రాల ద్వారా ఆయా గ్రామాలకు పంపిణీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మికులు

కావలి, జనవరి 27 ప్రభాతవార్త : ఫిబ్రవరి 12న కార్మిక సంఘాలు పిలుపు మేరకు మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ మేనేజర్‌కు కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ కార్మిక, వ్యతిరేక లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల ప్రయో జనాలకు విఘాతం కలిగించి పెట్టుబడిదారులు కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చే విధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రబుత్వ విధానాలను బలపరుస్తున్నదని కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు, ఉద్యోగులు, రైతులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు క్రిష్ణమోహన్, యూనియన్ నాయకులు బాబు, ఎం.బాస్కర్, సీనయ్య, రమేష్, మల్లికార్జున, పి.అనిత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గాయత్రిలో ఘనంగా వార్షిక క్రీడా దినోత్సవం

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త : గూడూరు పట్టణంలోని శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ద్వితీయ వార్షిక క్రీడా దినోత్సవం వైభవోపేతంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన రోటరీ పాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ మునిగిరీష్, ప్రగతి సేవా సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ క్రీడాజ్యోతి వెలిగించి వార్షిక క్రీడాదినోత్సవాన్ని ప్రారంభించారు. విద్యార్థుల పెరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు, పలు రకాల క్రీడా ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో మానసిక వికాసాన్ని, ఫిజికల్ స్ట్రెంత్‌ని, ముఖ్యంగా క్రీడా స్ఫూర్తిని పెంచేందుకు క్రీడా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు చాలా ఆవశ్యమని చదువుతో పాటు క్రీడల్లో కూడా అద్భుతంగా రాణించాలని కొనియాడారు. అనంతరం పిడి చైతన్య కుమార్ మాట్లాడుతూ క్రీడా దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు దాదాపుగా 23 రకాల ఈవెంట్స్ కండక్ట్ చేసినట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

గూడూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త : గూడూరు మండల పరిధిలోని విందురు గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం స్వర్ణ భారత్ ట్రస్ట్ సహకారంతో ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. సుమారు 64 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విందురు గ్రామ మాజీ సర్పంచ్ ఎగిరెడ్డి మల్లికార్జున రెడ్డి, డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కోట,జనవరి 27 ప్రభాతవార్త : కోటలోని రెడ్డి కళ్యాణ మండపం సమీపంలో గత ప్రభుత్వం మాకు ఇంటి నివేశ స్థలాలును మంజూరు చేసిందని పలువురు బాధితులు మంగళవారం స్థానిక తహిసీల్దార్ కార్యాలయాలం వద్ద నిరశన వ్యక్తం చేశారు. అధికారులు చోరవ తీసుకుని తమకు నాయ్యం చేయాలని వారు కోరారు. గత ప్రభుత్వం లే అవుట్లు ద్వారా తమకు నివేశ స్థలాలును మంజూరు చేసిందన్నారు. తమకు కేటాయించిన స్థలాల్లో కొంత మంది అక్రమంగా ప్రవేశించి ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారని అడిగితే మీకు దిక్కుఉన్నచోట చెప్పుకొండి అంటూ బెదిరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహిసీల్దార్ కు వినతి పత్రం అందచేశారు. అంతరం కోట పోలీస్ స్టేషన్‌కూడా పిర్యాదు చేశారు.

పన్నే..దన్ను..! అంతంత మాత్రంగా వసూలు

కోట,జనవరి 27 ప్రభాతవార్త : గ్రామ పంచాయితీలకు ప్రధాన ఆదాయ వనరుల్లో ఇంటి పన్ను ఒకటి సర్కారు నుంచి నిధులు వచ్చినా, రాకపోయినా ఇంటి పన్ను రాబడితో గ్రామాభివృద్ధికి అవసరమైన పనులు జరుగుతాయి. చాలా గ్రామాల్లో ప్రజలకు ఇంటి పన్ను చెల్లించే అలవాటు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. వేలకు వేలు బకాయిలు పేరుకుపోతున్నా కనీసం స్పందించడం లేదన్న విమర్శలు వినిపి స్తున్నాయి. గూడూరు డివిజన్‌లో దాదాపు అన్ని పంచాయతీల్లో ఈ దుస్థితి కనిపిస్తోంది. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నూటికి నూరు శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అధికారులు కోరుతున్నారు. అవగాహనతోనే : గతంలో చాలా గ్రామాల్లో పన్నుల వసూళ్లు పై పాలక వర్గాలు పెద్దగా దృష్టి సారించలేదు. ఒత్తిడి చేస్తే ప్రజల దృష్టిలో ఏదో తప్పు చేసిన వారమవుతారని భయం ఫలితంగా పన్ను బకాయిలు కొండల్లా పేరుకుపోయాయి. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఇప్పటి ప్రజా ప్రతినిధులు మార్పాల్సిన అవసరం ఉంది. సర్పంచులు, వార్డు సభ్యులు నేరుగా ప్రజలను కలిసి పన్ను కట్టకపోతే ఊరికి కలిగే నష్టమేంటో వివరించాలి. విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడే బకాయిలు చెల్లించానికి ముందుకొస్తారు. ప్రజల సహకారంతోనే పాలకవర్గాలు, అధికారులు మాత్రమే కాదు. ప్రజలు బాధ్యతగా సహకరించాలి. అప్పుడే వందకు వందశాతం పన్నుల వసూళ్లు సాధ్యమవుతుంది. పల్లెల్లో అభివృద్ధి వెలుగులు విరజిమ్మతాయి.

నెల్లూరులో దోమల దండయాత్ర

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 27, ప్రభాతవార్త : నెల్లూరులో దోమల దండయాత్ర చేస్తున్నాయని వాటిని నివారించేందుకు చర్యలు చేపట్టాలని మంగళవారం బిజెపి నాయకులు మిడతల రమేష్, కండికట్ల రాజేశ్వరిలు డిఆర్ఓ విజయ్ కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నెల్లూరులో దోమలు గుంపులుగా ప్రజలపై దాడిచేసి కుడుతున్నాయన్నారు. దోమల నివారణలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నెల్లూరులో దోమల వృద్ధి ఎక్కువగా ఉందన్నారు. దోమకాటుతో ప్రజలు ప్రశాంతంగా ఉండ లేకపోతున్నారన్నారు. దోమల నివారణకు అధికారులు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నీటి నిల్వ ప్రదేశాలలోను మురికి కాలువలలోను ఆయిల్ బాల్స్ వదలడంలో తీవ్ర జాప్యత నెలకొని ఉందన్నారు. దోమకాటు ఉపశమనానికి కాయిల్స్ కడ్డీలు రసాయనాలు పనిచేయడం లేదన్నారు. ఈ ఏడాది దోమలు కుడితే ఒంటి మీద దద్దుర్లు జిలలు వస్తున్నాయి అన్నారు. దోమల వలన ప్రజలు ఎవరు సుఖంగా నిద్రించే పరిస్థితులు లేవన్నారు. సాయంకాలమైతే బహిరంగ ప్రదేశాలలోనూ ప్రజలు తిరుగులేకున్నారు. దోమ కాటు వలన ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. దోమలు వృద్ధి చెందకుండా అధిక మోతాదులో ఆయిల్ బాల్స్‌ను ఒకే సమయంలో విడుదల చేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని దోమల నిర్మూలనకు తక్షణమే చర్యలు చేపట్టాలని బిజెపి నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మావతి, విజయ్, రఘురామయ్య, నారాయణ యాదవ్, టీ శ్రీనివాసులు, కళ్ళు భాస్కర్, సునీల్ రెడ్డి, ముజీబ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త -వైద్యం : రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ని నెల్లూరులోని మాగుంట లేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి దంపతుల నివాసంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్చం అందజేసి సత్కరించారు.

పంచాయితీ రాజ్ ఎస్ఈచే క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు కలెక్టరేట్, జనవరి 27, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గవర్నమెంట్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసి యేషన్ నూతన సంవత్సరంను పంచాయతీరాజ్ సూపరిండెంట్ ఇంజనీర్ వై కోటేశ్వరరావు ఆవిష్కరించారు. మంగళవారం నెల్లూరులోని పంచాయతీరాజ్ సర్కిల్ ఆఫీసులో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, గవర్నమెంట్ మినిస్టీరియల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు, నవోదయ తదితరులు పాల్గొన్నారు.

నావూరుపల్లి, బత్తులపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది

పొదలకూరు, జనవరి 27, ప్రభాతవార్త : పొదలకూరు మండల పరిధిలోని నావూరుపల్లి మరియు బత్తులపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాగులోని వరి పంట పొలాలను పరిశీలించుట, ప్రస్తుతం వరి పంటలో ఆకుచుట్టు పురుగును గుర్తుంచారు. ఆకుచుట్టు పురుగు నివారణకు కార్టాప్ హైడ్రో క్లో రైడ్ 50 శాతం ఎస్‌పి ఎకరానికి 400 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయుట వలన ఆకుచుట్టు పురుగును నివరించుకోవచ్చు అన్నారు. అదే విదంగా ఛాంపియన్ రైతు నెల్లూరు శ్రీనివాసులు రెడ్డి నిమ్మ పంటను పరిశీలించి జింకు, ఫార్మలా 6, ట్రైకోడెర్మ విరిడి, పసుపు జిగురు అట్టలను ఉచితంగా అందించారు. సామూహిక ఎలుకల నివారణకు ఉచితంగా బ్రోమోడయోలిన్‌ను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.రాజ మోహన్ రెడ్డి, విఎఎలు మమత, శ్రావణి, నావూరుపల్లి ఛాంపియన్ రైతు మోడెపల్లి విజయ భాస్కర్ రావు, రైతులు కరణం రమణయ్య, గాలం వెంగయ్య, గడిబోయిన సుధాకర్, కుంకువెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

తోటపల్లి గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త : మండలంలోని చెన్నపల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిద్దవరపు నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మంగళవారం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన సైన్స్, గణితానికి సంబంధించిన విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. జగతి పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతీ రెడ్డి సహాయ సహకారాలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో కలిపి సుమారు 136 మంది విద్యార్థులకు విద్యా మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు చదువుపై మరింత ఆసక్తి పెరుగుతుందని, పేద విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని నాయకులు పేర్కొన్నారు. విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న వైయస్ భారతీ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పల శంకరయ్య గౌడ్, మన్యం సుబ్రహ్మణ్యం గౌడ్, కోడూరు పంచాయతీ వైస్ సర్పంచ్ కావలి రెడ్డి రంగారెడ్డి, సీనియర్ నాయకులు మారంరెడ్డి చిన్న బుజ్జి రెడ్డి, జడ్పిటిసి ఎంబేటి శేషమ్మ, మాజీ జడ్పిటిసి మన్యం చిరంజీవి గౌడ్, తిరుపతయ్య, స్థానిక వైకాపా నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నపాలెంలో రెవెన్యూ గ్రామసభ విజయవంతం

తోటపల్లి గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త : తోటపల్లి గూడూరు మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభను విజయవంతంగా నిర్వహించారు. ఒక గ్రామానికి నాలుగు పర్యాయాలు కార్యక్రమంలో భాగంగా ఈ సభ నిర్వహించగా, గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం ద్వారా మండలంలోని రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే ప్రధాన ఉద్దేశం అని అధికారులు తెలిపారు. గ్రామ సభల ద్వారా రెవెన్యూ సంబంధిత సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారం చూపడమే ప్రభుత్వ లక్ష్యం అని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామస్థులు భూ సమస్యలు, పట్టాలు, సర్వే అంశాలు తదితర రెవెన్యూ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వాటిని వెంటనే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులు చింత సీతారామయ్య, మత్స్యకార యువ నాయకులు పామంజి రామకృష్ణ, స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జితేంద్రనాథ్ రెడ్డి, పేటంగారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే మండల అధికారులు ఆర్ఐ యశ్వంత్, వీఆర్ఓ రమణయ్య, మండల సర్వేయర్ మహబూబ్ బాషా, సచివాలయ హౌసింగ్ అధికారి జోష్ణ, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పొగాకు రైతులపై పెంచిన 40శాతం జిఎస్‌టిని తగ్గించాలి

మర్రిపాడు , జనవరి27 ,ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం పొగాకు రైతులపై విధించిన 40శాతం జిఎస్‌టిని తగ్గించాలని కోరుతూ నెల్లూరుపార్లమెంట్ పరిధిలోని డిసిపల్లి, కలిగిరి, కందుకూరు1,2 వేలం కేంద్రాల ప్రతినిధులు వేమిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యపై స్పందించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తాను కేంద్ర వాణిజ్య శాఖామంత్రి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డిసిపల్లి పొగాకు వేలంకేంద్ర రైతు సంఘం అధ్యక్షుడు గాలి నరసంనాయుడు, ఉపాధ్యక్షుడు గువ్వల బాల వెంగళరెడ్డి, కార్యదర్శి బాలరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, ట్రెజరర్ ఇ.భాస్కర్‌రెడ్డి, లెక్కల పెద్దబ్బయ్య, కాకర్ల శ్రీహరి, కలిగిరి రైతుసంఘం అధ్యక్షుడు రావూరి శ్రీకాంత్‌బాబు, తల్లపనేని లక్ష్మీ నారాయణ, పూసాల అక్కపనాయుడు, మండవ నవీన్, రవీంద్రారెడ్డి, ప్రసన్న, కందుకూరు 1,2 వేలంకేంద్రాల రైతు సంఘం నాయకులు గుండాల శివారెడ్డి, తానికొండ రమణయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు చలికి టోపీలు పంపిణీ

నెల్లూరు, జనవరి27, ప్రభాతవార్త – వైద్యం : సీమాంధ్ర బీసీ సంక్షేమ సంగం సేవా కమిటీ ఆధ్వర్యంలో చలికాలమయినందున చలి ఎక్కువగా ఉన్నందున పారిశుధ్య కార్మికులు ఉదయం 5గంటల నుండి వారి కార్యక్రమాలలో నిమగ్నమై పనులు చేయుచున్నారు. కాబట్టి వారికి మాస్కులు, చలికి టోపీలు పపిణీ చేయడమైంది. రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య తెలిపారు. అదే విధంగా గవర్నమెంట్ పారిశుధ్య కార్మికులకు చలికోట్లు కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఏడుకొండలు, వి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరం

నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త –వైద్యం : స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, వియాని హోమ్, క్యాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నెల్లూరులోని వైకుంఠపురం ఎలిమెంటరీ స్కూల్ నందు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రారంభించిన 5వ డివిజన్ కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర మాట్లాడుతూ మానవ శరీరంలోని జ్ఞానేంద్రియాలలో అత్యంత ముఖ్యమైనవి కళ్ళు అని, అందుకే సర్వేంద్రియానాం నయనం ప్రధానమని అంటారని, అందమైన ప్రపంచాన్ని చూపించే నేత్రాలు దేహంలో కీలక భాగమని, కంటి ఆరోగ్యం నివారణ, నేత్రం యొక్క ప్రాధాన్యతను తెలుపుతుందని, రక్తపోటు మధుమేహం ఉన్న వారు మంచి కంటి సంరక్షణ కొరకు పోషకాహారం క్రమం తప్పకుండా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మారిన జీవన విధానం, పొల్యూషన్ వలన కంటి చూపు త్వరగా మందగిస్తుందన్నారు. కంప్యూటర్, సెల్‌ఫోన్, టీవీల ప్రభావం వల్ల చిన్నారులు కూడా కంటి జబ్బుకు లోనవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశఉ. కంటి అద్దాలు లేకుండా డ్రైవింగ్ చేయడం, అర్ధరాత్రి వరకు నిద్రపోకుండా ఉండటం వల్ల కూడా కంటి జబ్బులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. స్మార్ట్ విజన్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు కంటి సంరక్షణ కొరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి, వారికి మందులు కంటి అద్దాలు, ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐజేయు నేషనల్ కౌన్సిల్ మెంబర్ అనుముల జయప్రకాష్, వియానిహోం సిస్టర్ రమ, పీహెచ్‌పీ జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాదు, ఉప్పలపాటి రామదాసు, జి.పెంచలయ్య, ఏ.రాజశేఖర్, హాస్పిటల్ సిబ్బంది రాంబాబు, వెంకట్, సందీప్, నాగేశ్వరి, ఏఎన్ఎం సీనమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : కుటుంబ కలహాల కారణంగా ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పోతిరెడ్డిపాలెం పంచాయతీ సాలుచింతల ప్రాంతంలో మంగళవారం నెలకొంది. ఈ ప్రాంతానికి చెందిన మాచవోలు సుబ్రహ్మణ్యం(39) భార్య అలిగి పుట్టింటికి వెళ్లిందనే కారణంగా కుటుంబ కలహాలతో తన ఇంట్లోనే మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న కోవూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి విచారణ చేపట్టి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ముత్యాలరావు తెలిపారు.

దామిశెట్టి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన బాలభాస్కర్

CHANGE OF SURNAME
I, POTTURI LAKSHMI KALPANA (Old name), W/o. Menta Bharath Pavan Kumar, resident of Flat No.102, Navita Heights, Kamativari Street, Kavali, SPSR Nellore District, Andhra Pradesh - 524201.
I have changed my surname as POTHURI LAKSHMI KALPANA (New name), W/o. Menta Bharath Pavan Kumar, Hereafter my name is known as POTHURI LAKSHMI KALPANA (New Name), W/o. Menta Bharath Pavan Kumar.

కావలి, జనవరి 27 ప్రభాతవార్త : కావలి డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుదీర్‌నాయుడు ఇటీవల మృతి చెందడం జరిగింది. వారి నివాసానికి మంగళవారం రిటైర్డు ఐఎఫ్ఎస్ అధికారి బాలభాస్కర్ వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ తండ్రి ప్రేమ, త్యాగం వెలకట్టలేనిదని పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడే నాన్న ఏ చిన్న కష్టం వచ్చినా కొడుకు, కూమార్తెలకు వెన్నుదన్నుగా నిలుస్తారన్నారు. స్వర్గీ య దామిశెట్టి శ్రీనివాసనాయుడు జ్ఞాపకాలు ఎప్పటికి పట్ట ణానికి తీరనిలోటన్నారు. ఇంజనీరింగ్ కళాశాల స్తాపించి విద్యా రంగానికి ఎన్నో సేవలు చేశారని ఉన్నత పదవులు ఆది రోహి ంచి పదవులకే గౌరవాన్ని తెచ్చిన వ్యక్తి అని తెలి పారు. వారి కుటుంబసభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని తెలిపారు.

అప్పలరాజును వెంటనే విడుదల చేయాలని ఉదయగిరి సీపీఎం ప్రాంతీయ కమిటీ డిమాండ్

ఉదయగిరి, జనవరి 27, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉదయగిరిలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా నక్కలపల్లి రాజా పేట బల్క్ డ్రగ్స్ కాలుష్యం మీద జరుగుతున్న ఆందోళనలో పాల్గొంటున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అప్పలరాజుపై ప్రభుత్వం దుర్మార్గంగా పీడీ యాక్ట్ పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించడం జరిగింది. కనీసం జైలులో మొలకల్ కూడా లేకుండా చేయడమనేది చాలా దుర్మార్గమైనటువంటి విషయమని అనునిత్యం ప్రజా సేవలో మునిగి తేలుతున్నటువంటి అప్పలరాజును అక్రమంగా అరెస్టు చేయడం చాలా దారుణమైన విషయమని ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించుకొని ప్రజా సేవకుడైన అప్పలరాజును విడుదల చేయాలని ఉదయగిరి సీపీఎం ప్రాంతీయ కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సీపీఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి కోడె రమణయ్య, ప్రాంతీ కమిటీ సభ్యులు కాకు వెంకటయ్య, కామాక్షమమ, ఎంపీటీసీ సభ్యులు కాకు విజయ్, ఫరుద్దిన్, నాగేశ్వరరావు, నాయబ్ పచ్చవ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

పురుగుమందుల వాడకం పై రైతులకు అవగాహన :ఏడిఏ అనిత

కొడవలూరు,జనవరి27 ప్రభాతవార్త : మండలంలోని రామన్నపాలెం,యల్లాయపాలెం గ్రామాలలో పొలంబిస్తుంది కార్యక్రమం కోవూరు ఏ డి ఏ అనిత ఆధ్వర్యంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. రైతులకు ఎరువులు,పురుగుమందులు విక్రియలపై యాజమాన్యం గురించి వివరించారు. విచక్షణా రహితంగా ఎరువులు , పురుగుమందులు వాడకం వలన పెట్టుబడులు పెరిగి వాతావరణ కలుషితమవుతుందని తెలిపారు. అదేవిధంగా రామన్నపాలెం లో పొలంబడి మాట్లాడుతూ రైతన్నలు పెట్టుబడులు తగ్గించుకుంటే నాణ్యమైన పంటలను పొందే విధానాలను అనుసరించాలని తెలిపారు. ల

అవార్డు గ్రహీతలకు అపస్మా ఆధ్వర్యంలో ఘన సన్మానం

బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం అపస్మా సభ్యులు సోమవారం మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఎంఇఒ-2 పి.వెంకటరత్నం ,ఎంఆర్పి మల్లేశ్వర్‌రెడ్డి అవార్డు అందుకున్న సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం అపస్మా సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానిం చారు. జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్,కోవూరు నియోజకర్గం గౌరవాధ్యక్షులు శ్రీ వివేకానంద ఇంగ్లీమీడియం స్కూల్ కరస్పాండెంట్ రామసుబ్బారెడ్డి, రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ చిట్టిబాబు,నగర్ అధ్యక్షులు ఎక్సెలెన్స్ స్కూల్ కరస్పాండెంట్ అయుబ్ ఖాన్,గ్లోబస్కూల్ కరస్పాండెంట్ మున్నా, కెంబ్రిడ్జి స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు,విశ్వభారతీ స్కూల్ కరస్పాండెంట్ మంజు తదితరులు పాల్గొన్నారు.

స్థలదాత పెనాక అమర్‌నాద్‌రెడ్డిని సన్మానించిన మంత్రి గొట్టిపాటి, ఎంపి ,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రామంలో 33కెవి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని దానం చేసిన స్థల దాత పెనాక అమర్‌నాద్‌రెడ్డిని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా అమర్‌నాద్‌రెడ్డి వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

నేటినుంచి సచివాలయ వార్డు కార్యదర్శులకు క్రీడలు

నెల్లూరు కార్పోరేషన్, జనవరి 27 ప్రభాతవార్త :నెల్లూరు మున్సిపల్ కార్పోరేషన్ వార్షిక క్రీడోత్సవాలు 2026లో భాగంగా సింహపురి గ్రామ వార్డు సచివాలయాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏసి సుబ్బారెడ్డి క్రీడామైదానంలో ఈనెల 28, 29తేదీల్లో సచివాలయ వార్డు కార్యదర్శులకు వివిధ విభాగాలలో క్రీడలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ వై.ఓ.నందన్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మహిళల విభాగంలో త్రోబాల్, బ్యాడ్మింటన్, టగ్‌ఆఫ్‌వార్, మ్యూజికల్ చైర్స్, కబడ్డి, 100మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్, చెస్ క్రీడలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పురుషుల విభాగంలో క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబ్బడి, 100మీటర్ల రన్నింగ్, 400మీటర్ల రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ క్రీడలను నిర్వహిస్తామని తెలిపారు. క్రీడాకారులు జేఏసి నిర్వాహకులు దారా సురేష్‌బాబు, భానుప్రకాస్, 6305878722, 8977579060లను సంప్రదించాలని బుధవారం ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే క్రీడలలో పాల్గొనాలని కమిషనర్ తెలిపారు.

కమిషనర్ రెవెన్యూ అధికారులతో పర్యటన

నెల్లూరు కార్పోరేషన్, జనవరి 27 ప్రభాతవార్త : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ స్థానిక నాలుగోమైలు ప్రాంతంలో మంగళవారం రెవెన్యూ విభాగం అధికారులతో కలసి పర్యటించారు. స్థానికంగా ఉన్న ఓ ఖాళీ స్థలానికి సంబంధించి పన్ను బకాయిలు సుమారు రూ.5లక్షలు ఉండడంతో స్థల యజమానితో కమిషనర్ నేరుగా మాట్లాడారు. నగరాభివృద్ధికి అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు పన్నుల వసూళ్లు కీలకమని వారికి వివరించారు. నగర వ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి పనుల్లో భాగస్వాములు అయ్యేందుకు సకాలంలో పన్నులు చెల్లించి సహకరించాలని కమిషనర్ వారికి సూచించారు. అనంతరం రెవెన్యూ విభాగం అధికారులు, సిబ్బందితో కమిషనర్ మాట్లాడుతూ ఆస్థిపన్నులు, ఖాళీస్థలం పన్నులు నిర్దేశించిన సమయంలోపు 100శాతం వసూలు చేసి లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు రవి చినబాబు, వార్డు సచివాలయం కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రధాన డ్రైవ్ కాలువల అధునికీకరణ పనులు వేగవంతం
ఇన్‌చార్జ్ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు కార్పోరేషన్, జనవరి 27 ప్రభాతవార్త : నగర పాలక సంస్థ పరిధిలోని 12 ప్రధాన డ్రైవ్ కాలువలల్లో రూ.50కోట్లతో 8 కాలువల విస్తరణ పూడికతీత, అధునికీకరణ పనులను చేపటిట నిర్ధేశించిన సమయంలోపు డ్రైను కాలువలు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా పర్యవేక్షించనున్నామని మేయర్ రూప్‌కుమార్ యాదవ్ తెలిపారు. స్థానిక చేపల మార్కెట్ ఉమా మహేశ్వర స్వామి గుడి సమీపంలోని రామిరెడ్డి కాలువలో జరుగుతున్న పూడికతీత పనులను నీటిపారుదల శాఖ, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులతో కలసి మేయర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆలోచనలత వర్షాకాలం సమయంలో నగరంలోని కొన్ని ప్రాంతాలు ముంపుకు గురవకుండా కాలువలు ద్వారా వరదనీరు సాఫీగా ప్రవహించేలా కాలువలను అధునీకరించనున్నామని తెలిపారు. రామిరెడ్డి కాలువను రూ.70లక్షలతో 60మీటర్ల వెడల్పు మేరకు పనులు చేస్తున్నారని తెలిపారు. సమీపంలోని యెల్లికలువ 225 మీటర్ల వెడల్పుతో సూరుగా 1.5కోట్లు రుపాయలతో అభివృద్ధి పనులను అత్యంత నాణ్యతతో నిర్వహిస్తున్నారని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ నాగరాజు, నగరపాలకసంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ.రహంతుజానీ, టౌన్‌ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్ రఘునాథరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కావలిలో ఉత్సాహంగా ముగిసిన కేసీసీ క్రికెట్ టోర్నమెంట్

కావలి, జనవరి 27 ప్రభాతవార్త : కావలి ఉదయగిరి రోడ్డులోని శాప్‌స్టేడియంలో కావలి క్రికెట్ క్లబ్ (కేసీసీ) ఆధ్వర్యంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి నెలరోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్న మెంటు ఘనంగా ముగిసింది. ఫైనల్‌మ్యాచ్‌కు ఎమ్మెల్యేహాజరై మ్యాచ్‌ను తిలకించారు. ఫైనల్స్‌లో ఇరుజుట్ల ఉత్కంఠభరితంగా పోటీ సాగింది. క్రీడాభిమానులు బారీ సంఖ్యలో హాజరయ్యారు. అనంతరం విజేతలుగా నిలిచిన జట్టుకు ఎమ్మెల్యే ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేలా టోర్నమెంటులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి క్రీడలకు తమ నుంచి పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ప్రథమ విజేతలకు రూ.లక్ష, ద్వితీయ విజేతకు రూ.50 వేలు, తృతీయ విజేతలకు రూ.25వేలు, మ్యాన్‌ఆఫ్‌ది సీరీస్‌కు రూ.5వేలు చొప్పున నగదు బహుమతులు ప్రధానం చేశారు. ఈ అవకాశాలు యువత సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

ప్రధానమంత్రి శ్రమయోగి మాన్‌దన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కోవూరు,జనవరి 27ప్రభాతవార్త : అసంఘటిత కార్మికులు, చిరు వ్యాపారులకు ప్రభుత్వం కార్మిక శాఖ ద్వారా అందిస్తున్న ప్రధాన మంత్రి శ్రమయోగి మాన్‌దాన్ పెన్షన్ పథకంలో సభ్యులుగా చేరాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గౌస్‌బాషా అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధి లోని రైల్వే స్టాండ్‌లో మంగళవారం ఆయన డ్రైవర్లకు క్లీనర్లకు ఈ పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలసరి ఆదాయం 15 వేలు లోపు ఉన్న అసంఘటిత కార్మికులు ఈ పథకంలో సభ్యులుగా చేరవచ్చన్నారు. ప్రభుత్వ పథకాలు అమలు కాని వారు ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ, రవాణా రంగంలోని డ్రైవర్లు, క్లీనర్లు, కండక్టర్లు, దుకాణాల్లో పనిచేసే వారు ఈ పథకంలో సభ్యులుగా చేరవచ్చన్నారు. అదేవిధంగా ప్రధానమంత్రి లఘు వ్యాపారి మాన్‌దన్ ఆదాయ పన్ను చెల్లించని వారు, సొంతంగా వ్యాపారం చేసుకునే దుకాణ యాజమానులు ఈ పథకంలో చేరవచ్చన్నారు. ఈ పథకంలో చేరే వారు 18 నుంచి 40 సంవత్సరాలు వరకు మాత్రమే అర్హులన్నారు. ఈ పథకంలో చేరిన లబ్దిదారులు ప్రీమి యం నెలకు 50 నుంచి 200 రూపాయల వరకు వారి వారి వయస్సును బట్టి చెల్లించే అవకాశం ఉంద న్నారు. ఈ రెండు పథకాల్లో చేరిన వారికి 65 సంవత్సరాలు దాటిన తర్వాత నెలవారీ భరోసా పెన్షన్ 3 వేలు వస్తుందన్నారు. ఇటువంటి మంచి పథకాలను కార్మికులు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ అనిల్, వెంకటేశ్వర్లు, ఉన్నారు.

గణతంత్ర దినోత్సవం పురస్కార గ్రహీతలకు సన్మానం

బుచ్చి జనవరి 27 ప్రభాతవార్త గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలిందించిన బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని విద్యాశాఖ సిబ్బందిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. నెల్లూరు పోలీస్ ఫిరెడ్స్ గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ హిమానుష్ శుక్లా చేతులు మీదుగా ఉత్తమ పురస్కారాలు అందుకున్న ఎంఇఒ-2 పి.వి రత్నం, సిఆర్ఎంటి ఎస్.మల్లేశ్వర్‌రెడ్డి,సహిత విద్య ఉపాధ్యాయురాలు సిహెచ్ శేషమ్మను ఉపాధ్యాయులు,యూనియన్ నాయకులు ఘనంగా సత్కరించారు. ఎంఇ దిలీప్ కుమార్ మాట్లాడుతు విధులు సక్ర మంగా నిర్వహిస్తే విజయాలు, పురస్కారాలు వా టంతటా అవే వస్తాయని తెలిపారు. ప్రధా నోపాధ్యాయురాలు సుజాతమ్మ, ఒ.వెంకటేశ్వరరావు, పోతూలురయ్య, ఉపాధ్యాయులు, సాహితవేత్త, గండికోట సుధీర్ కుమార్, యూనియన్ నాయకులు శేషులు, శ్రావణ్‌కుమార్, మల్లికార్జున, సురేంద్ర,సధాశివరావు,వెంకటేశ్వర్లు, ప్రసాద్, చీదరాలచెన్నయ్య,ఉమా మహేశ్వరరావు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తేనేటి విందుకి ఆహ్వానం మరువలేనిది

నెల్లూరు, జనవరి 27, ప్రభాతవార్త -వైద్యం గణతంత్ర దినోత్సవం సందర్భంగా విజయవాడ లోక్ భవన్ లోని గవర్నర్ ఎట్ హోమ్‌లో జరిగిన తేనేటి విందులో పాల్గొనేందుకు తనకు ఆహ్వానం రావడం మరువలేనిదని ప్రముఖ పలమనాలజిస్ట్ డాక్టర్ కే.శ్రీరామ్ కుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మంగళవారం నగరంలోని పొగతోటలో ఉన్న సంకల్ప హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీరామ్ కుమార్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా లోక్ భవన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన సేవ పరుకులకు ఇచ్చిన తేనేటి విందులో తాను పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో 20 ఏళ్లుగా కొనసాగుతున్నానని తెలిపారు. కరోనా మహమ్మారి తీవ్రతను అధికంగా ఉన్న విపత్కర సమయంలో ఏ మాత్రం లాభాపేక్ష లేకుండా ప్రచార ఆర్బాటాలకు దూరంగా రోగులకు సేవలను అందించడంలో వాటిని గుర్తించిన ప్రభుత్వం నల్లూరు జిల్లా వైద్య రంగం నుండి తాను ఇక్కడినే గవర్నర్ అందించిన తేనేటి విందుకు ఆహ్వానించడం జరిగిందన్నారు. ఇలాంటి అవకాశం కావడం నాకు ఒక మరుపుఆని అనుబతి మాత్రమే కాకుండా, నా వైద్య వృత్తిపరంగా ఇంకా బాధ్యతను పెంచినట్లు అయిందన్నారు. గవర్నర్ ప్రశంసలను చూరగొన్న నన్ను పలువురు డాక్టర్లు, మిత్రులు , శ్రేయోభిలాషులు, బంధుమిత్రులు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నేను ఈ స్థాయికి రావడానికి నన్ను ప్రోత్సహించిన నా తల్లిదండ్రులకు బంధువులకు మిత్రులు శ్రేయోభిలాషులకు ప్రత్యేక కృతజ్ఞతలు అయిన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ బాబు, ఫార్మసిస్ట్ ఆదిశేషమ్మ, పీడీఆర్వో డి.రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఉప్పొంగిన అభిమానం.. దద్దరిల్లిన కుడితిపాలెం

ఇందుకూరుపేట, జనవరి 27, ప్రభాతవార్త ఇందుకూరుపేట మండలం కుడితి పాలెంలో అబి. మానం ఉప్పొంగింది. తమ నాయకులు గ్రామానికిరాగా.. యువగళం పాదయాత్ర విజయ యాత్ర అద్భుతంగా నిర్వహించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎం పీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర, ఎమ్మెల్యే ప్రశాంత మ్మ ముఖ్య అతిథులుగా పాల్గొనగా సుమారు 2 కిలో మీర్ల మేర సాగిన యాత్ర వెంట వేలాది మంది ప్రజలు, అభిమానులు పాదం కలిపి త మ సంతోషాన్ని వెల్లడించారు. యువగళం పాద యాత్రకు మూడేళ్లు పూర్తి కావడంపై జేజేలు పలికారు.అనంతరం మంత్రి గొట్టిపాటి రవికు మార్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు యువగళం పాదయాత్ర ఫొటో గ్యాలరీను సందర్శించారు. ప్రజలు నారా లోకేష్ ని ఆదరించడం, ప్రజలతో మమేకం అవడం వంటి వాటిని పరిశీలించారు. అనంతం3.61 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్ స్టేషన్‌ను నేతలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఆర్‌డీఎస్ఎస్ ద్వారా కోవూరు నియోజకవర్గ పరిధిలో 90 కోట్ల రూపాయలతో విద్యుత్ శాఖ ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. కోవూరు ప్రాంత రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పట్టుబట్టి దాదాపు 7 కోట్ల వ్యయంతో రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు సాధించుకున్నారన్నారు. కోవూరు నియోజకవర్గంలోని కిసాన్ సెజ్ రానున్న భారీ పరిశ్రమలను దృష్టిలో పెట్టుకుని 132 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తానని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక లోఓల్టేజి సమస్య నివారించేందుకై రాష్ట్ర వ్యాప్తంగా 200 సబ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడంపై చూపిన శ్రద్ధ విద్యుత్ రంగంలో మౌలిక సదుపాయాల కల్పనపై పెట్టలేదన్నారు. చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను మంత్రి గొట్టిపాటి వివరించారు. ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీ అమలు చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ ఇందుకూరుపేట మండల వాసుల దశాబ్దాల లోఓల్టేజి సమస్యకు కుడితిపాలెంలో సబ్ స్టేషన్ నిర్మాణంతో పరిష్కారం దొరికిందన్నారు. ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే 2023 జనవరి 27 ఒక చారిత్రిక ఉద్యమానికి పునాదులు వేస్తూ భావితరాల అభివృద్ధి కోసం ఊపిరి పోస్తూ నారా లోకేష్ యువగళం ప్రారంభం కావడం నిజంగా ఆంధ్రప్రదేశ్ పాలిట అదృష్టంగా అభివర్ణించారు. అమరావతి ఆగిపోవడం, పారిశ్రామిక ప్రగతి ఆగిపోయి ఉపాధి అవకాశాలు లేక యువత దిక్కుతోచని స్థితిలో యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రజలకు ఒక భరోసా ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణం కోసం ప్రజల తరుపున సమాజానికి ధైర్యం నింపుతూ భవిష్యత్తుకి ఆశలు రేపుతూ నవగళం వినిపిస్తూ అభివృద్ధి లక్ష్యంగా సాగిన 3132 కిలోమీటర్ల యాత్ర ఏపీ రాజకీయ చరిత్రలో ఎప్పటికి చెరగని ఒక సువర్ణ అధ్యాయమని ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. యువగళం కేవలం ఒక వ్యక్తి వేసిన అడుగు కాదని, అది ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు కోసం లక్షలాది మంది గుండెల్లో రగిలిన ఆశల విప్లవమన్నారు. యువగళం పాదయాత్ర సామాన్యులకు నునున్నానంటూ అండగా నిలిచి భరోసా ఇచ్చిన మహా ప్రస్థానం అని వ్యాఖ్యానించారు. అభివృద్ధి లక్ష్యంగా సాగిన ఈ 3132 కిలోమీటర్ల యాత్ర ఏపీ రాజకీయ చరిత్రలో ఎప్పటికి చెరగని ఒక సువర్ణ అధ్యాయమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేసిన సీఎం చంద్రబాబు నాయుడుని ఈ సందర్భంగా ఆమె అభినందించారు. కోవూరు నియోజకవర్గ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరికొన్ని సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుటుంబంతో తనకున్న అనుబంధం , మంత్రిగా గొట్టిపాటి పనితీరు గురించి కొనియాడారు. నెల్లూరు జిల్లా వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా వేమిరెడ్డి దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తు చేస్తూ వేమిరెడ్డి దంపతులు ప్రజా సేవకు పర్యాయపదంగా అభివర్ణించారు. ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తున్న వైనాన్ని వివరించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరువ వల్లే ఇప్కోకిసాన్ సెజ్‌లో కదలిక వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలోటీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, తహసీల్దార్ మురళి, ఎంపీడీవో నాగేంద్ర, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్‌రెడ్డి, ఎంఎస్ఎంఈ డైరక్టర్ రావెళ్ల వీరేంద్ర నాయుడు, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి చెంచు కిషోర్ యాదవ్, పీఎల్ రావు టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్ కుమార్‌రెడ్డి, దాసరి విజయ్ కుమార్, జనసేన నాయకులు గుడి హరికుమార్‌రెడ్డి, గ్రామ నాయకులు అప్పని శ్రీనివాసులు, దొడ్ల మల్లిఖార్జున తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌తోనే రాష్ట్రాభివృద్ధి

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త గూడూరు ప్రజల కష్టాలు ఇబ్బందులను తెలుసుకునేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర ద్వారా రాష్ట్రమంతా తిరిగి వారి సమస్యలు తెలుసుకున్నారని అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సమస్యలు పరిష్కరించడం జరిగిందని గూడూరు పట్టణానికి చెందిన టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ వెల్లడించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర జరిగి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిల్లకూరు జాతీయ రహదారి నుండి సాయిబాబా దేవస్థానం వరకు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర నిర్వహించారు. నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డ్రోన్ ద్వారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. షిరిడి సాయిబాబా మందిరంలో నారా లోకేష్ ఆరోగ్యంగా ఉండాలని నాయకులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ తెలుగు దేశం జెండా పేదవాడి ఖండాన నినాదంతో ఎన్టీ రామారావు పార్టీని స్థాపించారని ఆయన ఆశయాలను కొనసాగిస్తూ నారా లోకేష్ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించారని అప్పటి వైసిపి ప్రభుత్వం పాదయాత్రకు అనేక అడ్డంకులు సృష్టించిందని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల సమస్యలు తెలుసుకొని నేనున్నానంటూ భరోసా కల్పించి అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సమస్యలు పరిష్కరించడం జరిగిందని, రాబోయే భవిష్యత్ నాయకుడు నారా లోకేష్ కు టిడిపి నాయకులు కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, పులిమి శ్రీనివాసులు, వాటంబేడు శివ కుమార్, వాటంబేడు హరికుమార్, చెంచురామయ్య, లీలావతి వెంకటేశ్వర రాజు, చిన్న వై.ఎస్ఆర్,శివకుమార్ మస్తాన్ నాయుడు, పట్టాభి రామిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, చిరంజీవి, జలీల్ భాషా, కిషోర్ నాయుడు, వెంకటేష్ సునీల్, ముమ్మడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత పై అవగాహన సదస్సు

గూడూరు రూరల్, జనవరి 27, ప్రభాతవార్త: రాష్ట్ర రవాణా శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 37వ రహదారి భద్రతా మాసోత్సవాల కార్యక్రమలో భాగంగా మంగళవారం గూడూరు ఆర్టిఓ కార్యాలయంలో సుమారు 100 మందితో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఆర్టీవో బీఎస్కే కిషోర్, ఎంవిఐ ఆజాద్ జహీర్, ఎంవిఐ ఎం. సునీల్, ఏఎంవిఐ కె ప్రభాకర్ రావు, ఏఎంవిఐ డి. శాంతి, మాట్లాడుతూ ఎంవిఐ యాక్ట్ అమల్లోకి వచ్చినప్పుడు నుండి ఇప్పుడు వరకు చేసినటువంటి చట్ట సవరణలు గురించి, చట్ట సవరణ చేయడానికి గల కారణాలు వాటిని ప్రజలు అర్థం చేసుకొని తగు విధంగా మెలగాలని, అందరూ తప్పనిసరిగా డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, వెహికల్‌కు డాక్యుమెంట్స్ ఫోర్స్ లు తప్పనిసరిగా ఉండేటట్టు చూసుకొని భద్రతపరమైన సీట్ బెల్టు లేదా హెల్మెట్ వేసుకుని మాత్రమే డ్రైవింగ్ చేయాలని ప్రజలకు సూచన చేశారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాలు జరుపుకోవడానికి ముఖ్య కారణం ప్రజల్లో రోడ్డు భద్రత గురించి అవగాహన పెంపొందించి మార్పు చేకూర్